క్లుప్తంగా

సీఎం సహాయ నిధి చెక్కు అందజేత



పేరుపాలెంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అందిస్తున్న జెడ్పీటీసీ సభ్యులు బాపూజి

మొగల్తూరు: సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును సద్వినియోగం చేసుకోవాలని జెడ్పీటీసీ సభ్యులు తిరుమాని బాపూజీ కోరారు. పేరుపాలెం సౌత్‌కి చెందిన సత్తినేని రామారావు కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నారు. గ్రామానికి చెందిన వైఎస్సార్ సీపీ నాయకులు ఇదే విషయాన్ని చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై స్పందించిన ఆయన సీఎం రిలీఫ్ ఫండ్ రూ 3లక్షలు మంజూరు చేయించడంతో మంగళవారం జెడ్పీటీసీ సభ్యులు తిరుమాని బాపూజి రామారావుకు అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ తిరుమాని నర్సింహమూర్తి, రాష్ట్ర బీసీ కార్పొరేషన్ డైరక్టర్ బందన పూర్ణ చంద్రరావు, ఏఎంసీ వైస్ చైర్మన్ కటికల సూర్యారావు, నాయకులు కర్రి ఏసుబాబు, రేవు రాంబాబు, పోతుల రమేష్ పాల్గొన్నారు.

ఏఎస్ఎన్ఎం కళాశాల అడ్మిషన్ బ్రోచర్ల విడుదల



కళాశాల అడ్మిషన్ల బ్రోచర్లు విడుదలచేస్తున్న ప్రిన్సిపాల్ రాజరాజేశ్వరి

పాలకొల్లు సెంట్రల్: స్థానిక అద్దేపల్లి సత్యనారాయణమూర్తి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నూతన విద్యా సంవత్సరానికి సంబంధించిన అడ్మిషన్ల బ్రోచర్‌ను మంగళవారం విడుదల చేశారు. ప్రిన్సిపాల్ టి రాజరాజేశ్వరి, సీపీడీసీ సెక్రటరీ డాక్టర్ బీవీ రాఘవయ్య బ్రోచర్లను విడుదల చేశారు. ప్రిన్సిపాల్ రాజరాజేశ్వరి మాట్లాడుతూ విద్యార్థులకు కళాశాలలో అన్ని వసతులతో కూడిన తరగతి గదులు అందుబాటులో ఉన్నాయన్నారు. ఇంటింటికీ వెళ్లి బ్రోచర్ల ద్వారా కళాశాల అత్యుత్తమ సేవలను వివరించనున్నట్లు తెలిపారు. బ్రోచర్లను డాక్టర్ రాఘవయ్య స్పాన్సర్ చేశారన్నారు. ఈ కార్యక్రమంలో అడ్మిషన్ల కన్వీనర్ వంశీ, కంట్రోలర్ ఆఫ్ ఎక్జామినేషన్ టి కృష్ణ, ఐక్యూఏసీ కో ఆర్డినేటర్ జి శ్రీనివాస్, తెలుగు విభాగాధిపతి డాక్టర్ సుబ్బలక్ష్మి, కె. భద్రాచలం పాల్గొన్నారు.

వైభవంగా గ్రామోత్సవం



వడలిలో మందాలమ్మవారి గ్రామోత్సవం

పెనుగొండ: వడలి గ్రామ దేవత మందాలమ్మవారి జాతర వైభవంగా నిర్వహిస్తున్నారు. ఉదయం నుంచి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మందాలమ్మను ప్రత్యేక అలంకరించిన రథంపై గ్రామోత్సవం నిర్వహించారు. గ్రామంలో మహిళలు అమ్మవారికి పసుపు నీళ్లతో వీధులన్నీ శుభ్ర పరుస్తూ స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన మేళతాళాలు, బట్టబొమ్మల విన్యాసాలు ఆకట్టుకున్నాయి. ఆలయ కమిటీ సభ్యులు ఏర్పాట్లు పర్యవేక్షించారు.

ఘనంగా వేంకటేశ్వరునికి గ్రామోత్సవం



మొగల్తూరులో గ్రామోత్సవంలో పాల్గొన్న భక్తులు

మొగల్తూరు: స్థానిక భూసమేత వేంకటేశ్వర స్వామి వార్షిక కల్యాణ మహోత్సవంలో భాగంగా మంగళవారం గ్రామోత్సవం నిర్వహించారు. స్థానిక దయాళ్‌దాస్‌పేటలోని ఆలయం నుంచి గ్రామంలోని ప్రధాన వీధులగుండా స్వామివారిని ఊరేగించారు. గ్రామానికి చెందిన భక్తులు పెద్ద ఎత్తున గ్రామోత్సవంలో పాల్గొన్నారు.

అప్రమత్తంగా వ్యవహరించాలి

నరసాపురం: అగ్నిప్రమాదాలు జరగకుండా ప్రజలు అప్రమత్తంగా వ్యవహరించాలని నరసాపురం అగ్రిమాపకశాఖ అధికారి పి.రామ్మూర్తి అన్నారు. అగ్నిమాపక వారోత్సవాల్లో భాగంగా మంగళవారం పట్టణంలోని పెట్రోల్ బంకుల వద్ద అగ్నిమాపకశాఖ అధికారులు, సిబ్బంది అవగాహన కార్యక్రమం నిర్వహించారు. అగ్నిప్రమాదాలను ఎదుర్కోవడానికి పెట్రోల్ బంకుల వద్ద ఎలాంటి నియమాలు పాటించాలి, అగ్నిప్రమాదాల విషయంలో పెట్రోల్ బంక్ సిబ్బంది ఎలాంటి అవగాహన కలిగి ఉండాలనే అంశాలు వివరించారు. ఈ కార్యక్రమంలో అగ్నిమాపకశాఖ సిబ్బంది పాల్గొన్నారు.

'మా నమ్మకం నువ్వే జగన్'కు విశేష స్పందన

నరసాపురం: నరసాపురంలో జగనన్నే మా భవిష్యత్తు, మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమానికి ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తోంది. అన్ని వార్డుల్లో గృహసారథులు, వలంటీర్లు, సచివాలయ కన్వీనర్లు ఉత్సాహంగా ఎండలను సైతం లెక్క చేయకుండా కార్యక్రమం కొనసాగిస్తున్నారు. పట్టణంలోని 1 నుంచి 31 వరకూ వార్డుల్లో మంగళవారం కార్యక్రమం నిర్వహించారు. ఈ నాలుగేళ్ల వైఎస్సార్ సీపీ పాలనలో ప్రతి కుటుంబానికి జరిగిన లబ్ధిని వివరించారు. ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఇంటి యజమానుల అంగీకారంతో జగనన్న స్టిక్కర్లు అంటించారు. ప్రభుత్వ పనితీరుపై వారి అభిప్రాయాలను తెలుసుకుని నమోదు చేశారు.ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరికీ లబ్ధి చేకూర్చాం

మొగల్తూరు: కులాలు, మతాలకతీతంగా ప్రతి ఒక్కరికీ వైఎస్సార్‌సీపీ పాలనలో పథకాల లబ్ధి అందిందని పార్టీ నాయకులు అన్నారు. జగనన్నే మా భవిష్యత్తు, మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమంలో నాయకులు, గృహ సారథులు, కన్వీనర్లు, మంగళవారం మండలంలోని 21 సచివాలయాల పరిధిలో ఇంటింటికీ తిరుగుతూ ప్రజల అభిప్రాయాలు తెలుసుకుంటున్నారు.

గ్రామాల్లో ఇంటింటి పర్యటన

పోడూరు: మండలంలోని పోడూరు, కవిటం, పండితవిల్లూరు, గుమ్మలూరు, పెనుమదం, జిన్నూరు, వేడంగి, కొమ్ముచిక్కాలలో మంగళవారం మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమం ఉత్సాహంగా నిర్వహించారు. గృహసారథులు, సచివాలయ కన్వీనర్లు, వలంటీర్లు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ పనితీరు, సంక్షేమ పథకాలపై ప్రజలను ఆరా తీశారు.కవిటంలో జరిగిన కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ కర్రి శ్రీనివాసరెడ్డి, గ్రామ కమిటీ అధ్యక్షుడు అంబళ్ల భాస్కరరావు, ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ కమిటీ సభ్యులు సత్తి మురళీకృష్ణారెడ్డి తరపట్ల రామకృష్ణ, మాకా శ్రీను, బుడితి భీమారావు పాల్గొన్నారు. గుమ్మలూరులో సర్పంచ్ గొట్టుముక్కల సోనియా రమేష్, ఎంపీటీసీలు పోతాబత్తుల శ్రీలక్ష్మి కృష్ణ, విప్పర్తి విజయ్‌చంద్ర, గోగనమండ పిలిప్పు, మైలే సరోజిని పాల్గొన్నారు.



నరసాపురం 25వ వార్డు వీవర్స్ కాలనీలో ప్రజలతో మాట్లాడుతున్న వలంటీర్లు, గృహసారథులు

సీఎం జగన్‌కి అండగా నిలవాలి

పాలకొల్లు అర్బన్: నవరత్నాల పథకాల ద్వారా ప్రజల సంక్షేమం కోసం పనిచేస్తున్న సీఎం జగన్ మోహన్‌రెడ్డికి అండగా నిలవాలని ఎంపీపీ చిట్టూరి కనలక్ష్మి కోరారు. జగనన్న మా భవిష్యత్తు, మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమాన్ని మండలంలోని వరిధనంలో మంగళవారం ఎంపీపీ కనకలక్ష్మి నిర్వహించి ప్రజల అభిప్రాయాలను తెలుసుకున్నారు. మండల పరిషత్ మాజీ ప్రతిపక్షనేత చిట్టూరి ఏడుకొండలు, మాజీ సర్పంచ్ చీర్ల ధర్మరాజు, వైసీపీ గ్రామ కమిటీ అధ్యక్షుడు వర్ధనపు మోహనరావు, కవురు శ్రీనివాస్, మాదిరెడ్డి నాగబాబు, జక్కంశెట్టి వెంకరమణ పాల్గొన్నారు.

అడుగడుగునా నీరాజనం

పెనుగొండ: ప్రజలు అడుగడుగునా వైఎస్సార్ సీపీకి నీరాజనం పలుకుతున్నారని పెనుగొండ ఎంపీపీ పూతినీడి వెంకటేశ్వరరావు (పెద్ద)అన్నారు. మంగళవారం పెనుగొండలోని శాంతి నగర్, దొంగగూడెంల్లో జగనన్నే మా భవిష్యత్తు, మా నమ్మకం నువ్వే జగన్ నిర్వహించి ప్రజాభిప్రాయం సేకరించారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ రాష్ట్ర కార్యదర్శి మేడపాటి సాయి చంద్రమౌళీశ్వర రెడ్డి, వైస్ ఎంపీపీ పాలపర్తి సుబ్రహ్మణ్యం, ఎంపీటీసీ తాడి సుబ్బిరెడ్డి, మండల కన్వీనర్లు నలిమిల్లి వేణుప్రతాపరెడ్డి(బాబీ), సాక సుబ్రహ్మణ్యం, దంపనబోయిన బాబూరావు, పంచాయతీ సభ్యులు పూతినీడి శ్రీను, పిల్లి చాముండేశ్వరరావు, వెలగల శ్రీనివాసరెడ్డి, పట్టణ అధ్యక్షుడు తిక్కిరెడ్డి పవన్‌కుమార్, పలివెల శ్రీను, ఎస్ దొరారెడ్డి, కుడిపూడి సుబ్రహ్మణ్యం, సచివాలయ కన్వీనరు వేండ్ర లీలా వెంకటరమణ, కే సురేష్ పాల్గొన్నారు. సోమరాజు చెరువులో సర్పంచ్ దంపనబోయిన రూపవతి, దంపనబోయిన హరి, దంపనబోయిన బాబూరావు, దంపనబోయిన భోగేశ్వరరావు ఆధ్వర్యంలో మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించారు.



పాలకొల్లు వరిధనంలో ప్రజల అభిప్రాయాలను తెలుసుకుంటున్న ఎంపీపీ చిట్టూరి కనకలక్ష్మి

జగన్‌తోనే రాష్ట్రాభివృద్ధి

యలమంచిలి: యలమంచిలిలంకలో మంగళవారం మండల సర్పంచ్‌ల చాంబర్ అధ్యక్షుడు వల్లభ సాయి వెంకట నరసింహారావు ఆధ్వర్యంలో జగనన్నే మా భవిష్యత్తు, మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమం నిర్వహించారు. సచివాలయ కన్వీనర్ జగతాడి గంగరాజు పార్టీ నాయకులు దంపనబోయిన వెంకటరత్నం, బద్దే రాజభూషణం, పెసంగి చిరంజీవి, మురాల అమృతరావు, పెసంగి ఈశ్వరరావు ఉన్నారు.

సీఎం జగనన్న ద్వారానే సక్రమంగా పథకాల లబ్ధి

నరసాపురం రూరల్: నరసాపురం మండలంలోని పలు గ్రామాల్లో వైఎస్సార్ సీపీ నాయకులు, గృహసారథులు, పార్టీ కార్యకర్తలు మంగళవారం ఇంటింటా సర్వే నిర్వహించారు. రాష్ట్ర చీఫ్‌విప్ ముదునూరి ప్రసాదరాజు ఆధ్వర్యంలో నరసాపురం మండలంలోని పలు గ్రామాల్లో జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమం నిర్వహిస్తున్నారు.

ప్రభుత్వ శాఖల్లో అవినీతిని సహించేది లేదు

నరసాపురం: ప్రభుత్వ శాఖల్లో అవినీతిపై ఫిర్యాదులు వస్తే సహించేదిలేదని ప్రభుత్వ చీఫ్‌విప్ ముదునూరి ప్రసాదరాజు హెచ్చరించారు. అవినీతిపై ఫిర్యాదు లు వస్తే విచారించి ఆయా శాఖల పరంగా చర్యలు తీసుకునేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు. మంగళవారం ముదునూరి తన కార్యాలయంలో మున్సిపల్ మెప్మా, డ్వాక్రా వీవో ఏలు, ఆర్పీలు, సచివాలయ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ముదునూరి మాట్లాడుతూ ప్రభుత్వం రూ.వేల కోట్లతో పలు సంక్షేమ పథకాలు అమలు చేస్తోందని చెప్పారు. డ్వాక్రా గ్రూపులను మరింత బలోపేతం చేయాలని చెప్పారు. వైఎస్సార్ సీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత డ్వాక్రా సంఘాల మహిళలకు అందుతున్న ఆర్థిక సహకారంపై అవగాహన కల్పించాలని చెప్పారు. ఇంకా డ్వాక్రా సంఘాల్లో చేరని మహిళలను గుర్తించి వారిని గ్రూపుల్లో చేర్చాలని చెప్పారు. గ్రామ సమాఖ్య, వార్డు సమాఖ్య సమావేశాలు ప్రతినెలా క్రమం తప్పకుండా నిర్వహించాలని చెప్పారు. గృహసారథులు, వలంటీర్లు, సచివాలయ కన్వీనర్లను సమావేశాల్లో భాగస్వామ్యం చేయాలని ఆదేశించారు. ఆర్పీలు, వీవోఏల పోస్టులు ఖాళీలు ఉంటే వెంటనే భర్తీ చేయాలన్నారు. డ్వాక్రా సమాఖ్య సమావేశాల్లో ఇకపై తాను పాల్గొంటానని చెప్పారు.



సమావేశంలో మాట్లాడుతున్న ప్రభుత్వ చీఫ్‌విప్ ముదునూరి ప్రసాదరాజు

జగనన్న కాలనీల్లో ఇళ్ల నిర్మాణాలపై చైతన్యం కలిగించాలి

జగనన్న కాలనీల్లో ఇళ్ల నిర్మాణాలకు సంబంధించి ప్రజల్లో అవగాఇహన పెంచాలని సూచించారు. ఇల్లు వేగంగా ప్రారంభించి పూర్తి చేసుకునే విధంగా వారిని చైతన్యం చేయాలన్నారు. అర్బన్ ప్రాంతాలకు సంబంధించి జగనన్న కాలనీల్లో ప్రభుత్వమే ఇళ్ల నిర్మాణాలు చేపట్టబోతుందని చెప్పారు. ఈ సమావేశంలో జెడ్పీటీసీ బొక్కా రాధాకృష్ణ, ఏపీఎంలు పి.పద్మ, ఎం.సుభాషిణి పాల్గొన్నారు.

కన్వీనర్లు, గృహసారథుల కృషి అమోఘం

పెనుగొండ: జగనన్నే మా భవిష్యత్తు, మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమాన్ని ఇలపర్రులో నూరు శాతం పూర్తిచేయడంలో సచివాలయ కన్వీనర్లు, గృహసారథుల కృషి అభినందనీయమని పెనుగొండ సర్పంచ్‌ల ఛాంబర్ అధ్యక్షురాలు దండు పద్మావతి అన్నారు. ఇలపర్రులో 800కు పైగా గృహాల్లో ఇంటింటికీ తిరిగి జగనన్నే మా భవిష్యత్తు, మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమాన్ని దిగ్విజయంగా పూర్తి చేసిన సచివాలయ కన్వీనర్లు, గృహసారథులను మంగళవారం ఘనంగా సత్కరించారు. వైఎస్సార్ సీపీకి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మానస పుత్రులు వలంటీర్లు, సచివాలయ కన్వీనర్లు, గృహసారథులు ఎంతో అంకిత భావంతో సంక్షేమ పథకాలను పేదలకు చేరువ చేస్తున్నారన్నారు.



కన్వీనర్లు, గృహసారథులను సత్కరిస్తున్న సర్పంచ్‌ల ఛాంబర్ అధ్యక్షురాలు దండు పద్మావతి, ఎంపీటీసీలు

ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ పడపట్ల పద్మ నాగేశ్వరి, సొసైటీ అధ్యక్షుడు వేండ్ర వెంకటేశ్వర్లు, వైఎస్సార్ సీపీ మండల ఉపాధ్యక్షుడు పులిదిండి మోహనరావు, కన్వీనర్లు పీతల మందులు, వేగిరాజు శ్రీనివాసరాజు, కేతా భీముడు, గృహసారథులు పాల్గొన్నారు.

రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

యలమంచిలి: రైతు సంక్షేమమే ధ్యేయంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలన సాగిస్తున్నారని కాజ సొసైటీ త్రిసభ్య కమిటీ చైర్మన్, మాజీ జెడ్పీటీసీ గుబ్బల రామకృష్ణ చెప్పారు. కాజ సొసైటీ వద్ద మంగళవారం ఆయన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు సాగు ప్రారంభం నుంచి చివరి వరకు ప్రభుత్వం అండగా ఉంటోందన్నారు. ధాన్యాన్ని ఆర్బీకేల ద్వారా సేకరించి రైతులకు గిట్టుబాటు ధర అందిస్తున్నట్లు చెప్పారు. కాజ తూర్పు, కాజ పడమర, ఊటాడ సర్పంచ్‌లు పాలంకి శ్రీనివాసరావు, గుబ్బల వేణు గోపాలస్వామి, బుడితి జయరాజు సొసైటీ త్రిసభ్య కమిటీ సభ్యులు రాపాక స్వతంత్ర కుమారి సొసైటీ సీఈఓ కడలి నరేష్,



యలమంచిలి మండలం కాజలో ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభిస్తున్న గుబ్బల రామకృష్ణ

సిబ్బంది ఎస్‌బీఆర్ ప్రసాద్, బి మంజూష, గ్రామ వ్యవసాయ సహాయకురాలు హిమజ్యోత్స్న, రైతులు రాపాక నారాయణ పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీ బలోపేతానికి కృషి చేస్తా

ఆకివీడు : వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని క్షత్రియ కార్పొరేషన్ చైర్మన్‌గా స్వర్గీయ పాతపాటి సర్రాజు తనయుడు పాతపాటి వెంకట శ్రీనివాసరాజు(వాసు) పేర్కొన్నారు. భీమవరం ఆదర్శ నగర్‌లో స్వర్గీయ పాతపాటి సర్రాజు నివాసంలో మంగళవారం ఆయన్ను క్షత్రియ ఫెడరేషన్ ప్రతినిధులు గజమాల, దుశ్శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వాసు మాట్లాడుతూ తాను జీవితాంతంగా సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి రుణపడి ఉంటానన్నారు. సౌతిండియా క్షత్రియ ఫెడరేషన్ అధ్యక్షుడు సీహెచ్.వెంకటపతిరాజు(పెదబాబు) మాట్లాడుతూ క్షత్రియ కార్పొరేషన్ చైర్మన్ పదవిని వాసుకు కేటాయించేందుకు ముఖ్యమంత్రి వైఎస్.జగన్ మోహన్‌రెడ్డి తీసుకున్న నిర్ణయం పట్ల ఆయన ప్రత్యేక ధన్యవాదాలు చెప్పారు. త్వరలోనే అధికారిక ప్రకటన రానుందని చెప్పారు. కార్యక్రమంలో సౌతిండియా క్షత్రియ ఫెడరేషన్ కార్యదర్శి డీఎస్ఎన్.రాజు, వైస్ చైర్మన్ విష్ణు ప్రియ సుబ్బరాజు, భీమవరం క్షత్రియ సేవా సమితి అధ్యక్షులు గాదిరాజు సుబ్బరాజు, పాలకొల్లు క్షత్రియ సేవా సమితి అధ్యక్షులు బీహెచ్.విశ్వనాథరాజు, బీఎస్ఎస్ఏల్.రాజు కాకినాడ, కై కలూరు, అమలాపురం క్షత్రియ సేవా సమితి అధ్యక్షులు, ఇతర సమితుల ప్రతినిధులు హాజరయ్యారు. అనంతరం క్షత్రియ సేవా సమితి ప్రతినిధులంతా అల్లూరి సీతారామరాజు విగ్రహం వద్దకు వెళ్లి ఘనంగా నివాళులర్పించారు.



పాతపాటి శ్రీనివాసరాజు(వాసు)ను గజమాలతో సత్కరిస్తున్న క్షత్రియ ఫెడరేషన్ ప్రతినిధులు

నాటు సారా ముద్దాయిపై పీడీ యాక్ట్

మొగల్తూరు: నాటు సారా కేసులో ముద్దాయిపై కలెక్టర్ ఆదేశాల మేరకు పీడీ యాక్ట్ నమోదు చేసినట్లు సెబ్ సీఐ డి సురేఖ మంగళవారం తెలిపారు. ఆమె తెలిపిన వివరాల ప్రకారం మొగల్తూరు పంచాయతీ కుక్కలవారితోటకు చెందిన గుబ్బల నర్సింహమూర్తిపై సారా కేసులు ఉన్నాయి. కలెక్టర్ ప్రశాంతి ఆదేశాల మేరకు నర్సింహమూర్తిపై పీడీ యాక్ట్ నమోదు చేసి రాజమహేంద్రవరంలోని సెంట్రల్ జైలుకు తరలించినట్లు తెలిపారు.

20న రగ్బీ జిల్లా జట్ల ఎంపిక

నరసాపురం రూరల్: కర్నూలు జిల్లాలో ఈ నెల 30, మేనెల 1వ తేదీల్లో నిర్వహించనున్న 8వ రాష్ట్రస్థాయి జూనియర్ బాలబాలికల రగ్బీ పోటీల్లో పాల్గొనే క్రీడాకారుల నుంచి పశ్చిమ గోదావరి జిల్లా జట్టు ఎంపిక చేస్తామని అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు మరడాన అచ్యుతరావు తెలిపారు. ఈనెల 20న గురువారం నరసాపురం రుస్తుంబాదలోని అభ్యాస్ స్కూల్లో జిల్లా జట్టు ఎంపిక చేస్తామన్నారు. సమాచారం కోసం అసోసియేషన్ సభ్యులు అడపా రామకృష్ణ, జయకుమార్ ఫోన్ నం. 9000714760, 964227681 సంప్రదించవచ్చునన్నారు.

పేద ముస్లింలకు రంజాన్ తోఫా పంపిణీ

పాలకొల్లు అర్బన్: వసుధ ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యా, వైద్య రంగాలతో పాటు సేవా రంగాల్లో ఉభయ తెలుగు రాష్ట్రాల్లో కోట్లాది రూపాయలు ఖర్చు చేసి సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని మాజీ ఎమ్మెల్యే డా.సీహెచ్ సత్యనారాయణమూర్తి (బాబ్జి) అన్నారు. పాలకొల్లు పెద్ద మసీదులో రంజాన్ సందర్భంగా మంగళవారం పేద ముస్లింలు 42మందికి ఒక్కొక్కరికీ రూ.1000 విలువైన నిత్యావసర సరుకులు అందజేసిన సందర్భంగా మాట్లాడారు. వసుధ ఫౌండేషన్ కన్వీనర్ పెన్మెత్స బుద్ధరాజు మాట్లాడుతూ 18 ఏళ్లుగా పెద్ద మసీదులో పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో ముస్లిం మత పెద్దలు రఫీ అహ్మద్, షేక్ బాజీ, మస్తాన్ ఆలీఖాన్, మహబూబ్ జానీ, శ్రీనివాసరాజు, జగపతిరాజు, కావలి నగేష్ పాల్గొన్నారు.



రంజాన్ తోఫా అందజేస్తున్న మాజీ ఎమ్మెల్యే డా.సీహెచ్ సత్యనారాయణమూర్తి (బాబ్జి)

అగ్నిప్రమాదాలపై అప్రమత్తత అవసరం

సాక్షి, భీమవరం : అగ్నిమాపక వారోత్సవాల్లో భాగంగా భీమవరంలో మంగళవారం సహాయ జిల్లా అగ్నిమాపకాధికారి సీహెచ్ సూర్యప్రకాశరావు ఆధ్వర్యంలో అగ్నిమాపక వాహనాలతో ర్యాలీ నిర్వహించారు. పట్టణంలోని గ్యాస్ గోడౌన్, పెట్రోల్ బంకుల వద్ద సిబ్బందికి, ప్రజలకు అగ్ని ప్రమాదాలపై అవగాహన సదస్సు నిర్వహించి కరపత్రాలు పంపిణీ చేశారు. అనంతరం అగ్ని ప్రమాదాల నివారణ పద్ధతులపై మాక్ డ్రిల్ నిర్వహించారు. కార్యక్రమంలో అగ్నిమాపక కేంద్ర సిబ్బంది పాల్గొన్నారు.

ఆకివీడు : పెట్రోల్ బంకులు, గ్యాస్ కంపెనీల వద్ద నిప్పురవ్వలు వచ్చే ఏ విధమైన చర్యలు చేపట్టకూడదని అగ్నిమాపక అధికారి వై.నాగేశ్వరరావు చెప్పారు. అగ్నిమాపక వారోత్సవాల్లో భాగంగా మంగళవారం ఆయా ప్రాంతాల్లో మాక్‌డ్రిల్ నిర్వహించారు. ప్రమాదాల నివారణపై అవగాహన కలిస్తున్నామని, ప్రజలు, వ్యాపారస్తులు నిత్యం అప్రమత్తతతో ఉండాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో అగ్నిమాపక సిబ్బంది పాల్గొన్నారు.



ఆకివీడులో పెట్రోల్ బంకు వద్ద మాక్ డ్రిల్ నిర్వహిస్తున్న అగ్నిమాపక సిబ్బంది

పేదల అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం

డీసీసీబీ చైర్మన్ పీవీఎల్ నర్సింహరాజు

ఉండి : పేదల అభివృద్ధే వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని డీసీసీబీ చైర్మన్ పీవీఎల్ నర్సింహరాజు అన్నారు. ఉండి మండలం యండగండి గ్రామంలో సర్పంచ్ గోగులమండ చినకృష్ణమూర్తి ఆధ్వర్యంలో జగనన్న కాలనీలు తిమ్మరాజు లేఅవుట్, శివాలయం లేఅవుట్‌లకు విద్యుత్ సదుపాయం కొరకు ఏర్పాటు చేసిన 100 కేవీ విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌లను మంగళవారం పీవీఎల్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ట్రాన్స్‌ఫార్మర్‌ల వద్ద ఏర్పాటు చేసిన స్విచ్‌లను ఆన్‌చేసి గృహాలకు విద్యుత్ సరఫరాను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి పేదవాడికి సొంత ఇల్లు ఉండాలి అనేది సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి లక్ష్యమని అన్నారు. అందుకే రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 33 లక్షల మందికి ఇళ్ల స్థలాలు ఇవ్వడమే కాకుండా ఇళ్లు కట్టుకునేందుకు రుణం మంజూరు చేస్తున్నారన్నారు. మార్కెట్ ధరకంటే తక్కువగా సిమెంట్, ఇసుక, గ్రావెల్, ఐరన్ వంటివి చేస్తున్నారని, దీంతో లక్షలాది మంది అందమైన ఇళ్లు నిర్మించుకున్నారన్నారు. పథకాల ద్వారా పేదలకు లబ్ధి చేకూరుస్తుంటే ప్రతి పక్షాలు ఓర్వలేక పోతున్నాయని, వారికి ప్రజాకోర్టులో శిక్ష తప్పదన్నారు.



యండగండిలో జగనన్న లేఅవుట్‌లో విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ ప్రారంభిస్తున్న పీవీఎల్

శివయ్యకు ప్రత్యేక పూజలు

ఆకివీడు : మాస శివరాత్రి పురస్కరించుకుని శివాలయాల్లో మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్థానిక రాజరాజేశ్వరి సహిత మార్కండేయేశ్వరస్వామి ఆలయంలో పంచామృతాలతో అభిషేకాలు చేశారు. ధర్మాపురంలోని పురాతన శివాలయంలో ఏక వార మహన్యాస పూర్వక రుద్రాభిషేకం, కుంకుమ పూజ, అన్నాభిషేకం, బిల్వార్చన కార్యక్రమాల్ని భక్తులు స్వయంగా చేసుకున్నారు. పిల్లలమర్రి అగ్రహారంలో స్వామికి ప్రత్యేక పూజలు చేశారు. భీమేశ్వరస్వామి, మాదివాడలోని మల్లేశ్వరస్వామి ఆలయాల్లోనూ, కాళింగగూడెంలోని శివాలయం, కోళ్లపర్రులోని విశ్వేశ్వరస్వామి ఆలయంలోనూ, కుప్పనపూడి, పెదకాపవరం, చినకాపవరం గ్రామాల్లోని శివాలయాల్లో పూజలు, అభిషేకాలు నిర్వహించారు.

తెలుగు అధ్యాపకుడు ఓగేశ్వరరావుకు డాక్టరేట్

ఆకివీడు : దుంపగడప వీవీ.గిరి ప్రభుత్వ డిగ్రీ కళాశాల తెలుగు అధ్యాపకులు టీ ఓగేశ్వరరావుకు ఆచార్య నాగార్జున యూనివర్సిటీ డాక్టరేట్ అందజేసింది. కరణం బాల సుబ్రహ్మణ్యం పిళ్లే రచనలు – పాత్రల చిత్రీకరణపై ఆయన పరిశోధనలు చేసినందుకు ఈ డాక్టరేట్ లభించింది. కళాశాల ఆవరణలో ఓగేశ్వరరావును మంగళవారం ప్రిన్సిపాల్ కె.సుజాత, అధ్యాపకులు సత్కరించారు.

ముస్లింలకు నిత్యావసర సరుకుల పంపిణీ

భీమవరం(ప్రకాశం చౌక్): రంజాన్ పండగను పురస్కరించుకుని పట్టణంలోని అంజుమన్ ఏ మహమ్మదీయ, ఈద్గా మసీద్ ఆధ్వర్యంలో 300 మంది పేదల ముస్లింలకు మంగళవారం నిత్యావసర సరుకులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో భీమవరం ముస్లిం కమిటీ సభ్యులు షేక్ అన్సారీ, అబ్దుల్ మజీద్, గౌస్ మొహిద్దిన్, జిల్లా వక్ఫ్‌బోర్డ్ ప్రెసిడెంట్ కరిముల్ల భాష, అంజుమన్ కమిటీ అధ్యక్షుడు సలీం ఖాన్,షేక్ రోషన్, ఇంతియాజ్, కొడవలి భాష, షేక్ కరీం,ఎఫ్‌సీఐ అక్బర్, టీచర్ ఖుదుస్, టీచర్ బాషా, రియాజ్ పాల్గొన్నారు.

వీఆర్‌ఏల సమస్యలపై వినతి

తణుకు అర్బన్: వీఆర్‌ఏల సమస్యల పరిష్కారం కోరుతూ రాష్ట్ర పౌరసరఫరాలు, వినియోగదారుల వ్యవహారాల శాఖ మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరరావుకు వినతిపత్రం అందచేశారు. మంగళవారం మంత్రి క్యాంపు కార్యాలయంలో మంత్రి కారుమూరిని కలిసిన తణుకు నియోజకవర్గంలోని వీఆర్‌ఏలు తమ సమస్యలను విన్నవించారు. స్పందించిన మంత్రి కారుమూరి మీ డిమాండ్లను సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి దృష్టికి తీసుకువెళ్తానని హామీ ఇచ్చినట్లు వీఆర్‌ఏలు తెలిపారు.

మత్స్యశాఖ అసిస్టెంట్‌పై విచారణ

పెనుమంట్ర: పొలమూరులో మత్స్యశాఖ అసిస్టెంట్‌గా పనిచేస్తున్న నేతల నాగరాజుపై మంగళవారం మత్స్యశాఖ జిల్లా జాయింట్ డైరెక్టర్ ఎ దుర్గేష్ విచారణ నిర్వహించారు. గ్రామ పంచాయతీ కార్యాలయం ఈ సందర్భంగా 2021 జూలైలో చెరువుల రైతుల నుంచి నాగరాజు లంచం డిమాండ్ చేసారనే ఆరోపణలు రావడంతో ఆయనను సస్పెండ్ చేసారు. దీనిపై కలెక్టర్ ఆదేశాల మేరకు జాయింట్ డైరెక్టర్‌కు ఫిర్యాదు చేసిన కౌలు రైతు జక్కంశెట్టి రామకృష్ణతో పాటు భూయజమాని తేతలి ధర్మేంద్రరెడ్డిని కూడా విచారించారు. విచారణ నివేదికను కలెక్టర్‌కు సమర్పిస్తామని జేడీ తెలిపారు. విచారణలో ఇన్‌ఛార్జ్ గ్రామ కార్యదర్శి ఎస్ మోహనరావు, ఎఫ్‌డీవో అశ్విని, పాల్గొన్నారు.